# పత్రికా ప్రకటన (ప్రచురణ నిమిత్తం)

తేది.22.12.2021

తెలంగాణా గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థ, ఉమ్మడి నల్లగొండ జిల్లా లో ఉన్నటువంటి తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల (మహిళా) సూర్యాపేట యందు తెలుగు సబ్జెక్ట్ (01), హిస్టరి (01) మరియు దేవరకొండ నందు జువాలజీ (01), ఆంగ్లము (01) బోధించుటకు పార్ట్ టైమ్ డిగ్రీ లెక్చరర్ ఉద్యోగమునకు మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. అభ్యర్థులు సంభందిత సబ్జెక్టు లో పి.జి 55% మార్కులు కలిగి మరియు పి.హెచ్.డి / నెట్ / సెట్ అర్హత కలిగి ఉన్న అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. పి.హెచ్.డి / నెట్ / సెట్ అర్హత ఉన్న అభ్యర్థులు లేని పక్షంలో సంభదిత సబ్జెక్టులో బోధనా ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులకు కూడా అవకాశం కల్పించబడును. ఇట్టి ఉద్యోగము ఇంటర్వ్యూ మరియు డెమో ద్వారా ఎంపిక చేయబడును. కావున ఆసక్తి గల అభ్యర్థినులు దరఖాస్తు ఫారం ను ప్రాంతీయ సమన్వయాధికారి, కార్యాలయం నల్లగొండ గారి నందు పొంది అట్టి దరఖాస్తు తో పాటు అర్హతల ధృవీకరణల పత్రముల జిరాక్స్ ప్రతులు తేది.23.12.2021 నుండి 29.12.2021 సాయంత్రం 5.00 గంటల వరకు ప్రాంతీయ సమన్వయాధికారి, నల్లగొండ గారి కార్యాలయములో సమర్పించవలెను. డెమో మరియు ఇంటర్వ్యూ తేది.31.12.2021 న ఉదయం 10.00 లకు ప్రాంతీయ సమన్వయాధికారి కార్యాలయం, నల్లగొండ యందు నిర్వహించబడును.

K. Lakshmaiah 22/12/21
(K. LAKSHMAIAH)
Regional Co-ordinator
TTWREIS, GURUKULAM
Nalgonda Region